అనుమానం పెనుభూతమైతే ఆవేశంలో అతను వేసిన అఘాయిత్యం?

జొన్నల నాగభూషణరావు కథ

# నా కనులు నీవేగా

హీరో హోండాని పోర్టికోలో పార్క్ చేసి ఇంజన్ ఆఫ్ చేసి నిర్వికల్ప సమాధిలో వున్నట్లు ఓసారి తన వెహికల్ వంక చూసుకున్నాడు విశాల్.

క్రమేపి దాని బాడీ కూల్ డౌన్ అవుతోంది.

కాని అతని అంతరంగంలోని హైపర్ టెన్షన్ మాత్రం క్షణక్షణానికీ పెరుగుతోంది.

మనసుని వేధిస్తున్న సమస్య మస్తిష్కంలో మంటల్ని రేపుతోంది.

కళ్లు తేలిపోతున్నాయి.

కాళ్ళు తూలి పోతున్నాయి.

ఏమిటి? తనకేమవుతోంది?

ఏమీ తోచని స్థితి ఎవరికీ చెప్పుకోలేని పరిస్థితి.

అసంకల్పితంగా అడుగులు అతడిని ముందుకు నడిపించాయి.

మెయిన్ డోర్ వద్ద నిలిచి కాలింగ్ బెల్ నొక్కాడు.

అర నిమిషంలో తలుపు తెరుచుకుంది.

ఎదురుగా రాజా!

తన ప్రాణంలో ప్రాణం. తన సర్వస్వం.

“డాడీ నేను హోమ్‌వర్క్ మొత్తం చేసేసాను.

కరెక్ట్‌గా! మా ఆంటీ నాకు స్టార్ ఇస్తుంది కదూ?”

చేతిలోని పుస్తకాన్ని చూపెడుతూ ఎదురుగా నిలుచున్నాడు ఎనిమిదేళ్ళ కొడుకు.

అదే మామూలుగా అయితే కొడుకుని ఎత్తుకుని గుండెలకు హత్తుకుని ముద్దుల వ



ర్షం కురిపించేసి వుండేవాడు.

కానీ ఆ క్షణంలో అతనికి తన కొడుకు కొడుకులా కాక ఒక బండ కొయ్యలా కనిపిస్తున్నాడు.

వాడి ముందు నిలబడితేనే తనకు ఎక్కడలేని కంపరం పుట్టుకొస్తోంది.

అలా రెండే నిమిషాలు వాడివైపు తీక్షణంగా చూశాడు.

తనని ఎత్తుకోమన్నట్లు రాజా రెండు చేతులు పైకెత్తి తండ్రికి దగ్గరగా జరిగాడు.

అంతే!

అమాంతం అతడిని రెండు చేతులతో పైకెత్తేడు.

పుత్రగాత్ర పరిష్వంగ సుఖంలో సమస్తం మరచిపోయే అతని అంతరంగంలో ఆ క్షణం స్టార్ వార్స్ జరుగుతున్నాయి.

ఉచితానుచితాలు మరచిపోయి చేతులను ముట్టుకున్న చిన్నారిని విదిలించికొట్టినట్లు కొడుకుని హాలులో ఒక మూలకు బలమంతా ప్రయోగించి విసిరికొట్టాడు.

కెవ్వుమన్న ఆర్తనాదం!

అతనిలో అంతులేని అంతర్మథనం!

జరిగిన దానితో తనకేమీ సంబంధంలేనట్లు అతను అచేతనంగా అలా సోఫాలో నిలువునా కూలిపోయాడు.

ఎంతో అల్లారు ముద్దుగా అక్కున చేర్చుకుని ముద్దులాడతాననుకున్న తండ్రి తననొక ముద్దలా చుట్టి బలమంతాన నేలకేసి విసిరికొట్టగా తలకు ముఖానికి బలమైన గాయాలు తగిలి రక్తం స్రవిస్తుండగా స్పృహకోల్పోయాడు.

విశాల్ కళ్ళు తెరుచుకుని చూస్తూనే వున్నాడు.

కానీ కళ్ళ ఎదురుగుండా అపస్మారక స్థితిలో వున్న పిల్లవాడు కనిపించడంలేదు.

అపస్మారంతో తన జీవన ప్రకృతే వికటాట్టహాసం చేస్తున్నట్లు అనిపించసాగింది.

తన రాజా తన ముద్దుల కుమారుడు ఏ చిన్నారి- చిరునవ్వుల జల్లులలో తనని తాను మరచిపోయి ఎట్టి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొంటూ వస్తున్నాడు ఆ పంచాంపరం కళ్ళలో ప్రాణాలు నిలుపుకుని పిడిచేందుకు మాటా ఓపికలేక నిస్సత్తువగా పడివున్నాడు.

ఏ పసిడి పాదాలు నడిస్తేనే కందిపోతాయని తాను తల్లడిల్లిపోతాడో ఆ లేత హృదయం భీతిల్లినా అతను మౌనంగా తిలకిస్తున్నాడు.

అయినా అతని కసి తీరలేదు.

పగ చల్లారలేదు.

కళ్ళు చెమర్చలేదు.

ఏదో తెలియని ఆవేశం అతని అణువణువునా సుమ్మరిపురుగులా తొలిచేస్తోంది.

అదిగో ఆ సమయంలోనే లోనికి ప్రవేశించింది అతని అర్థాంగి రూప.

నెత్తుటి ముద్దలా పడివున్న కొడుకుని నిర్వీర్యంగా దిక్కులు చూస్తున్న భర్తనూ చూసేసరికి ఆమెకు అసలేం జరిగిందో అర్థంకాక ఊహించని ఆ దృశ్యాన్ని చూస్తున్న కొద్దీ మైకంలా కమ్మిన కళ్ళు తిరిగసాగినై.

హృదయాన్ని చిక్కబట్టుకుని పెదవులు బిగపట్టి భీతహరిణేక్షణలా అడుగులో అడుగేసుకుంటూ కొడుకును సమీపించింది.

మెల్లగా అతడిని చేతుల్లోకి తీసుకుని భర్త వద్దకు వచ్చి "ఏమిటండీ ఈ ఘోరం? ఎలా జరిగింది ఈ అరిష్టం" అంటూ అతని రెక్క పుచ్చుకుని కుదిపి వేసింది.

అతనిలో చలనంలేదు.

సమాధానంలేదు.

ఆమె అతని కళ్ళల్లోకి సూటిగా చూసింది.

కాని అతని చూపులు ఏమీనా పట్టించుకోకుండా ఏదో శూన్యంలోకి చూస్తున్నాయి.

ఇక ఆమె క్షణం ఆలస్యం చేయలేదు.

పిల్లవాణ్ణి దక్కించుకోవాలన్న ఆరాటం తప్ప ఆమెకు మరొక ఆలోచనలేదు.

పిల్లవాణ్ణి గుండెలకు అదుముకుని ఒక్క అంగలో బయటపడి కనిపించిన ఆటో ఎక్కి వాళ్ళ ఫేమిలీ డాక్టరు డిస్పెన్సరీకి వెళ్ళింది.

శూన్యంలోకి చూపులు మరల్చి వాళ్ళ ఆటో వెళ్ళిన దిక్కు చూశాడు విశాల్.

కొడుకు రాజా వాడి గుండె లబ్బుమని పొరంలో ఎక్కడో నిక్షిప్తంగా వున్న మమకారం ఒక్కసారి గంగాఝరిలా పొంగి కనుకొలకుల్లోంచి బుగ్గలపైకి ప్రవహించసాగింది.

గుండెకి గండి పడింది!

తను ఎంత పిచ్చిగా ప్రవర్తించాడు.

ఛా! లేదు!

పిచ్చివాళ్ళుచేసే పనులు కేవలం పిచ్చిగా మాత్రమే వుంటాయి

తను మానవత్వం అంటే ఏమిటో ఎరుగని క్రూర రాక్షసుడిలా చేశాడు.

అప్పుడు తను రాక్షసుడే!

కానీ మతి మెత్తని తన హృదయాన్ని అంతటి పాశవికంగా మార్చిందెవరు?

తను ఎంతగానో ఆరాధిస్తున్న తన రూపకదూ!

"మీరేనా సర్వస్వం. మీరు తప్పితే నాకీ లోకంలో ఏమీలేదు" అంటూ ఇంత కాలం తనని ఎంతగా మభ్యపెట్టింది.

అగ్నిసాక్షిగా తాను కట్టిన భర్తనే ఎలా మాయమాటలతో మోసగించింది.

ఎంతకి తెగించింది కాకపోతే పట్టపగలు తను ఆఫీసుకి వెళ్ళిన సమయం చూసుకుని పరాయి మగవాడి రూముకి వెళ్ళి నిర్భీతిగా నిర్లజ్జగా "ఇంత కాలం ఎలాగో ఆయనతో కాపురం చేశాను. రానురాను నీకు పుట్టిన కొడుకుని ఆయన కొడుకని నమ్మిస్తూ అనుక్షణం ఆత్మవంచన చేసుకుంటూ గడపడం ఇక నావల్లకాదు. పిల్లాణ్ణి తీసుకుని నీ దగ్గరే వచ్చేస్తాను. ఎవరికీ కనిపించని ఏ దూర తీరాలకు వెళ్ళిపోయి హాయిగా వుందాం పదవినయ్" అంటుందా?

## చీమ వైద్యం



చీమల్ని చూడగానే మనకెంతో చిరాకు! అయితే ఇకముంది అడవుల్ని కాపాడే ఆపద్బాంధవులుగా చీమల్ని మనం స్తుతించవచ్చు! రష్యన్ శాస్త్రవేత్తలు అంటున్న దాన్నిబట్టి చీమలు విడుదల చేసే కొన్ని రసాయన పదార్థాలు క్రిమిసంహారకాలుగా పనిచేసి అడవుల్లోని చెట్లు పాడవకుండా ఉంచాయట! చీమలు దట్టంగా ఆవరించివుంటే చెట్ల జోలికి కీటకాలు రావని రష్యాకు చెందిన ఎస్టోనియా విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు అంటున్నారు. అంటే అడవుల్లో చీమలు బాగా పెరిగే పరిస్థితుల్ని మనం ప్రోత్సహించాలన్నమాట!

జూపిటర్

విపరీతమైన తలనొప్పితో బాధపడుతూ అర్లీగా పర్మిషన్ తీసుకుని ఇంటికి వస్తుంటే అనుకోకుండా తన రూప ఎవరితోనో కలిసి ఆటోదిగి అతని రూములోకి వెడితే కనిపించకుండా ఫాలో చేసి ప్రత్యక్షంగా విన్నాడు కాబట్టి ఆ విషయం నమ్మాడు గానీ తన భార్యని అలా ఎవరో చూశాం అని చెబితే మాత్రం నమ్మేవాడా?

తన రూప ఎంతటి నయవంచకురాలు!

రూప కేవలం రూపవతేనా! గుణవతి కాదా?

మరి తన రాజా... ...ఛీ! వాడు తన కొడుకేమిటి. ఎవరికో పుట్టిన అవ్యుత్పత్తి.

వాడికోసం కుడీ ఎడమ తేడా చూడకుండా ఎన్ని ఊడిగాలు చేసాడు.

ఇంతకాలం వాడు తన రక్తాన్నే పంచుకు పుట్టాడనుకున్నాడు గానీ వాడే తన పాలిటి మహోరగంలా మారతాడనుకోలేదు.

అలా ఊపిరి తిరగని ఆలోచనలతో ఎప్పుడు జారుకున్నాడు నిద్రలోకి దాదాపు అర్ధరాత్రి కావస్తుండగా భార్య గట్టిగా కుదుపుతూ లేపేసరికి మెలకువ వచ్చింది.

బరువుగా విప్పిన కనురెప్పల మాటున రక్తపు ముద్దల్లా వున్న కళ్ళల్లోకి చూస్తూ రూప ''నే చెప్పలా డాక్టర్ చూడండి ఈయన అవతారం. వాడి కాల్లో ముల్లు దిగితే ఈయన గుండెల్లో గుచ్చుకున్నంతగా బాధపడిపోతారు. వాడసలే అల్లరి వెధవ. హోంవర్క్ చేస్తూ వుండు. ఇప్పుడే వచ్చేస్తానని వెళ్ళాను. ఏం చేస్తూ ఎలా పడ్డాడో ఏమో. అనుకోకుండా ఈయన ఇంటికొచ్చి వాడినలా చూసేసరికి షాక్ తిని వుంటారు. పసివాడు గదాని ముందు వాడ్ని మీ వద్దకు తీసుకువచ్చాను. మా రాజాకేం ప్రమాదం లేదని మీరే వారికి ధైర్యం చెప్పాలి డాక్టర్. లేకపోతే ఆయన మామూలు మనిషికాదు'' రూప కళ్ళువర్షిస్తున్నాయి.

డాక్టర్ బి.పి పల్స్ వగైరా చెక్ చేస్తుంటే విశాల్ మనసులో తిరిగి ఘర్షణ మొదలవుతుంది.

కానీ పైకే మాత్రం కనబడనీయకుండా లోపలే అణుచుకుంటూ రూపతో ''వాడేడి'' అంటూ పైకి లేవబోయాడు.

డాక్టర్ అతడిని పడుకోపెడుతూ ''మీరు అనవసరంగా ఎక్సైట్ కాకండి. మీ వాడికి ప్రాణభయం ఏమీ లేదు. కొన్ని స్టిచెస్ పడినై. నా క్లినిక్‌లోనే వున్నాడు. వారం పదిరోజులలో డిశ్చార్జ్ చేస్తానంటూ ఒక టాబ్లెట్ మింగించి ఇంజక్షన్ చేసి బాగా రెస్ట్ తీసుకోమని చెప్పి వెళ్ళిపోతాడు.

రూప విశాల్ తలను తన ఒడిలోనికి తీసుకుని ''మీది మరీ పసి పిల్లవాడి మనస్తత్వమండీ! అంతగా డీలా పడిపోతే ఎలా? పిచ్చి వెధవకి ఎలా తగిలాయో దెబ్బలు. రక్తం బాగా పోయిందండీ. బ్లడ్ ఎక్కించి సెడెటివ్ ఇచ్చారు. తెల్లవారేసరికి కాస్త తగ్గుతుందని చెప్పారు. అసలు వాడ్ని చూసిందగ్గరనుంచీ నాకూ కాళ్ళూ చేతులు ఆడటంలేదండీ. మా అన్నయ్య వూళ్ళోలేడుకదా. డాక్టర్ దగ్గరకు వెళ్ళగానే అక్కడినుంచే మా శిల్ప వదినకు ఫోన్‌చేసి పిలిపించాను. రాజాని కనిపెట్టుకుని తను వుంటే నేను డాక్టర్‌ని వెంటపెట్టుకుని

మిగుల్చుకు వచ్చాను. బాబుకి మరేం... నా..." విశాల్ గొంతు వినిపించటంతో చెప్పటం ఆపి అతని తలను చేతుల మీదికి మార్చి మెల్లిగా నిమిరి అతని కాళ్ళ పట్టి రాసా తరుచుతూంది.

* * *

"ఇప్పుడే ఒక పొట్లంలు ఉంచింది చెరిచ బిడ్డ! మమ్మల్ని చూడు ఏం? నాకే మిగిలింది?" అంటూ ఏడుస్తున్నాడని ఎప్పుడే పోయినాక మళ్ళీ విశాల్ మాటలు గుమ్మంలోనే చెప్పింది శిల్ప.

రూప హృదయం ఉద్వేగంతో ఉప్పొంగింది.

ముఖమంతా కన్నీటితో నిండుగా తడిపిన్ని రాజాను అలా చూసుకుని విశాల్ మనసు విషాదంతో నిండిపోయింది.

వాడితో తనకు మేను బంధం లేకపోవచ్చు.

కాని పెంచిన బంధం విచ్ఛిన్నమై పోయింది.

వాడి భుజం మీద చెయ్యి వేశాడు.


అప్పట్లోని ఆవేశాన్ని అణచుకుంటూ రాజా "బాబీ! ఇప్పుడు వైద్యం పూర్తైంది. నీవు లో నా కాళ్ళు కట్టేశావు. చూసుకుంటాడు బాబీ. నేను త్వరలో కలుస్తాను".

ఏమంటాడో తన నోట్లో మాటగా ఆలోచిస్తూ ప్రేమిస్తూ మనసు ముఖంలోకి చూసుకోలేక తను భారంగా తానే తను పడుతున్నాడో ఆ రాజాని అలాంటి స్థితిలో చూసుకుని తను రాజుకు ప్రేమ చేసుకోలేక పోయాడు విశాల్.

తనలో చెలరేగే భావాలను లోపల దాచుకోలేక బయట పెట్టలేక నిలువెల్లా కంపించి పోతున్నాడు.

* * *

వారం రోజుల తరువాత డాక్టర్ మెల్లిగా రాజా కట్లు విప్పేశాడు.



బంధించాలని కోరిన విధిని రాజాకి ఎదురుగా ఉంచాడు వీడు దేవుడు!

"చాలీ! చాలీ!! నాకేం వినిపించడంలేదు. ఎంతో దివ్యంగా ఉంది" దాదాపుగా పొలికేక పెట్టాడు.

వికాస్‌తో పాటు అక్కడున్న అందరూ అవాక్కైపోయారు.

వాళ్ళతో ముందుగా తేరుకుని రాజాని టెస్టింగ్ రూములోకి తీసుకువెళ్ళాడు.

గంట తరువాత తిరిగి వచ్చి మెదడు స్కాన్ వేసేందుకు తయార్లు కింద నేల విచ్చుకుని గాఢాంధకార అంధకారంలోకి జారుకుపోతున్నట్లుగా ఫీల్ అవుతాడు.

రాజా! తను రాజా సుధీవాడా?

ఇదేనా జీవితమంతా అంధకార బంధురమేనా?

బాధ నెత్తిమీద మొత్తుకుంటూ, వినిపిస్తోంది.

శిల్ప అమెను సంస్కార్ చేయలేకపోతోంది.

వికాస్ కయితే విశ్వం మొత్తం పిచ్చిగా కనిపించసాగింది.

బరువెక్కిన హృదయాంతో కొడుకుని వెంటపెట్టుకుని ఇంటికి తీసుకువచ్చారు.

ఆరు నెలల్లు, అమెని వెలిసే ఆ ఇంట్లో అనుకోకుండా అలాని పాలం.

నిశ్శబ్ద సంగీతం!

శ్మశాన వైరాగ్యం!!

ఎవరు ఎవరితోనూ ఎక్కువగా మాట్లాడలేకపోతున్నారు.

కళ్ళుపోయిన రాజాకి కళ్ళూ కాళ్ళూ అన్నీ తానే అయి ఆదుకుంటున్నాడు వికాస్.

వికాస్ హృదయం మెలికలుపడి లోలోపల ఏడుస్తోంది, కళ్ళల్లో నీళ్ళు తలతిరిగిపోతోంది.

అప్పుడు ఆ: పాపం తనదే!

బాధ వినిపించినా కాదన్ను.

మొదటినుంచీ అమెను మనోరంజనీ పరుగునుంచి బంధించి పరిస్థితులలో ను వివాహం చేసుకుని ఉండవలసింది. ఇష్టంలేని ఆ బ్రాహ్మణాలయ అమెను పెంచాలనుకుని ఉండవలసిన్ను. దానికి ప్రతిఫలంగా తన ఇంట్లో పుట్టిన ఒక పసి హృదయాన్ని తుంచేసి ఆ కుటుంబాన్ని తెంచేసుకోవాల్సుకోవడం [illegible]?

తన తొందరపాటుకి ఒక నిండు జీవితం బలై నరకా మయ్యంలో కృంగిపోవ లసిందేనా?

ఎవరి పాపానికో తను చిక్కుపడిన పసి పగా ఆఘంతుకం ఎదురైన పసివాడిపాడు తీర్చుకోవడం న్యాయమా?

ఇంత తెలిసిన తననింద యథా ప్రకారం బాధతో మనసు విప్పి మాట్లాడలా కాపురం చేయలేదు.

అందుకే తను ఏదో ఒకటి చేయాలి.

తను సృష్టించిన సమస్యకు పరిష్కారం కూడా తానే చూపించాలి... ...

ఎప్పటిలాగే ఆరోజూ తెల్లవారింది.

కానీ బాధ తన ప్రకృతి మాదా

తెల్లవారిందనుకోలేదు.

"డాడీ నన్ను బాత్‌రూమ్‌కి తీసుకెళ్ళవూ?"

అంటూ పిలిచేకొడుకుని పట్టించుకోకుండా విశాల్ ఏమిటిది అలా మొద్దునిద్రపోతున్నాడు అనుకుంటూ తనే వాడిని తీసుకువెళ్ళి తిరిగి వచ్చి భర్తను లేపబోయిన రూప అతని ఆకారాన్ని చూసి అనుమానపడింది.

ఒంటిమీద చెయ్యివేస్తే అప్పటికే శరీరం చల్లబడిపోయింది.

భగవాన్ ఏమిటి తనకీ పరీక్ష?

ఎందుకు విధి తనతో ఇంత క్రూరంగా ఆడుకుంటోంది.

ఆమెలో ఏడిచే ఓపిక కూడా నశించిపోయింది.

రెప్పవాల్చకుండా అలా నిలబడిన ఆమె కళ్ళకు విశాల్ దిండు కింద సగం బయటకు తొంగి చూస్తున్న లెటర్ కనిపించింది.

అప్రయత్నంగా చేతిలోకి తీసుకుంది.

కళ్ళు వాటంతటవే ఆలైన్ల వెంట పరుగులు తీశాయి.

అంతే!

కుప్పలా కూలిపోయింది.

ముఖమంతా పాలిపోయింది.

విశాల్ ఎంత పని చేశావ్!

కనీసం ఒక్కమాట నాతో అని వుంటే ఎంత బాగుండేది.

అయినా ఇందులో నీ దోషం ఏముంది.

ఆ సమయంలో నీ స్థానంలో ఎవరు చూసినా అలానే వూహించుకుంటారు.

తప్పంతా నాదే!

క్లాస్‌మేట్ రవితో కలిసి డ్రామావేస్తూ చివరిదాకా ఆ విషయం రహస్యంగా వుంచి నీకొక ప్లెజంట్ సర్‌ప్రైజ్ అందిద్దామని ఆశించి నువ్వు ఆఫీసుకి వెళ్లిన సమయం ఎలాగో వీలుచేసుకుని అతనితో కలిసి రిహార్సెల్స్ వేస్తుంటే ఆ డైలాగులు విని నిజమనుకొని మన కలల పంట రాజా జీవితంలో నిప్పులు పోశావా విశాల్.

అది చాలదన్నట్లు ఆ పాపానికి ప్రాయశ్చిత్తంగా నీ జీవితాన్ని బలిచేసుకుని నీ కళ్ళు తీసి వాడికి పెట్టి వాడికి చూపుని ప్రసాదించే బాధ్యత కూడా నా నెత్తినే పెట్టావా?

అలాగే విశాల్ నీ ఆఖరి కోరిక తప్పక నెరవేరుస్తాను.

అంతకన్నా ఇక నాకు జీవితంలో ఏం మిగిలింది గనుక!

వెంటనే నీ కళ్ళు తీయించి ఆ కళ్ళతోనే మన రాజా లోకాన్ని చూసే ఏర్పాటు చేయిస్తాను.

కానీ విశాల్

నేను నువ్వనుకున్నట్లు పతితనుకానని, నా పంచప్రాణాలన్నీ నీవేనని నీకు ఎలా చెప్పగలను విశాల్?

అందుకే నువ్వు నాకొక సహాయం చేయాలి.

నువ్వు ఏలోకంలో వున్నా నీ కళ్ళతో లోకాన్ని చూసే మన రాజా నీలాగే కాకుండా కాస్త ముందు చూపు కలిగి వుండేలా దీవించు.